బీసీల సత్తా చూపిస్తాం..

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం
ఓటుతో అహంకారులకు బుద్ధి చెప్పాలి
మన ఓట్లు మనమే వేసుకుందామని ఇంటింటికీ ప్రచారం

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యపడుతుందని బీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీలకు అతీతంగా బీసీలు ఏకమై విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలని కోరుతున్నారు. పార్లమెంటులో బడుగు బలహీన వర్గాల గొంతుక వినబడాలంటే కాసానిని గెలిపించుకుని తీరాలని బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో బీసీలు సంఘటితం కాకపోతే.. ముస్ముందు మరింతమంది నాయకులు కాంగ్రెస్ నేత మోహన్‌రెడ్డిలాగే అహంకారపూరితంగా మాట్లాడతారని బీసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. కులహంకారంతో మాట్లాడుతున్న నేతలకు వత్తాసు పలికితే రాబోయే రోజుల్లో బీసీ వర్గాలకు ఎదురయ్యే పరిస్థితులు ఇప్పుడే కండ్ల ముందర కదలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన ఓట్లు మనమే వేసుకుందాం.. అనే నినాదాన్ని అన్ని గ్రామాలకు, బీసీ కులాలకు చేరేటట్లు చేసి మేల్కొలుపుదామని చెబుతున్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే నేతలకు ఈ ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు చెంపపెట్టులా ఉండాలన్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ)**

గులాబీ జెండా ఎగురవేద్దాం

చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై గులాబీ జెండాను ఎగుర వేద్దాం. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ఎంపీగా పార్లమెంట్‌కు పంపుదాం. బీసీల ఏకైక గొంతుకైన కాసానికి ప్రతి బీసీ మద్దతుగా నిలువాల్సిన అవసరం వచ్చింది. అయన చేసిన పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఆర్థికంగా ఎదిగారు. **- హుస్సేన్, బషీరాబాద్**

బీసీలంతా ఒక్కటయ్యే అవకాశం వచ్చింది

బీసీలంతా ఒక్కటయ్యే మంచి అవకాశం వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి బీసీ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా పోటీకి దింపడంతోనే దాదాపు గెలుపు ఖాయమైంది. బీసీలంతా ఒక్కటైతే కాసానికి భారీ మెజార్టీ వస్తుంది. ఈ అవకాశం మళ్లీ రాదు.

- సునీల్‌ప్రసాద్, బషీరాబాద్

బీసీల ఐక్యతకు మంచి అవకాశం

చేవెళ్ల పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. బీసీల బలం.. ఐక్యతను నిరూపించుకోవడానికి మంచి అవకాశం వచ్చింది. బీసీలు ఏ పార్టీలో ఉన్నా పార్టీలకు అతీతంగా బీసీ నేతను గెలిపించుకుందాం. బీసీలు ఎక్కువ జనాభా ఉన్న మనలో ఐక్యత లేకపోవడంతో ప్రజాప్రతినిధులుగా ఎదగలేకపోతున్నాం.

- రాజశేఖర్, మోత్కుపల్లి, మొయినాబాద్

బీసీలు చట్ట సభల్లో ఉండాలి

బీసీలు చట్ట సభల్లో ఎంత ఎక్కువ మంది ఉంటే అంత బీసీలకు మేలు జరుగుతుంది. బీసీ జనాభా ఎక్కువగా ఉన్నా బీసీలకు రావాల్సిన హక్కులు అందడంలేదు. అన్ని బీసీ సంఘాలు ఏకమై బీసీ నేతను ఎన్నుకుందాం. దీంతో ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు సక్రమంగా అందుతాయి. బీసీలంతా మేలుకోవాలి.

- అరుణ్‌కుమార్, మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి, ఎన్మేపల్లి, మొయినాబాద్

బీసీలకు మంచి అవకాశం కల్పించారు కేసీఆర్

ఏ పార్టీలు బీసీలకు కల్పించని అవకాశాన్ని బీఆర్ఎస్ పార్టీ నుంచి కేసీఆర్ కల్పించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బీసీలందరూ ఒక్కతాటిపైకి వచ్చి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకునే అవకాశం వచ్చింది. ఢిల్లీలో బీసీ వాదం వినిపించేలా అధిక మెజార్టీ నిస్తాం. జ్ఞానేశ్వర్ గెలుపునకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన మేధావులు, విద్యావంతులు, యువకులు ఏకమౌతున్నారు.

- కరీం, రాకంచర్ల, పూడూరు మండలం

పార్టీని వీడిన నాయకులకు బుద్ధిచెప్తాం

బీసీలంతా ఏకమై బీఆర్ఎస్ పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లిన నాయకులకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధిచెప్తాం. చేవెళ్ల ఎంపీ టికెట్‌ను సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ కేటాయించడం సంతోషం. కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంచి పేరున్న బీసీ వర్గానికి చెందిన నాయకుడు. భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

- శ్రీనివాస్‌గౌడ్, పూడూరు మండలం

బీసీల ఐక్యతను చాటుదాం

చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీల్లో బడుగు బలహీనవర్గాలకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. **- మధుకర్, బూచన్‌పల్లి, మర్పల్లి**

బీసీల సత్తా చాటుదాం

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. ఎన్నో ఏండ్లుగా అగ్రవర్ణాలకు చెందిన నాయకుల గెలుపు కోసం బీసీ నేతలే అహర్నిశలు శ్రమించారు. ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు రాజకీయాలను పక్కనబెట్టి విజయమే లక్ష్యంగా పనిచేయాలి.

- వెంకటేశ్, కల్కోడ, మర్పల్లి

బీసీలంతా ఐక్యతతో గెలిపించుకోవాలి

బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. రాజకీయాలతో ఓట్లను చీల్చుకుని మన ఐక్యతను కోల్పోతే ఎదుటివారి ముందు పలుచన అవుతాం. ఈసారి కచ్చితంగా కాసానిని రాజకీయాలకు అతీతంగా గెలిపించుకోవాలి. లేదంటే అగ్రవర్ణాల నేతల విమర్శలను చవిచూడాల్సిన పరిస్థితులు ఎల్లప్పుడూ ఉంటాయి.

- నాగేశ్‌యాదవ్, వట్టినాగులపల్లి

బీసీని బలపర్చి ఐక్యతను చాటుదాం

అన్ని రాజకీయ పార్టీల బీసీ నేతలు ఈసారి బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉన్నది. బీసీలంతా ఐకమత్యాన్ని ప్రదర్శించి కాసానిని గెలిపించుకోవాలి.

- వెంకటేశ్‌యాదవ్, నార్సింగి

బీసీల సత్తా చాటుదాం

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటేనే బీసీల పరువు దక్కుతుంది. లేదంటే బీసీలను చులకన చేసి మాట్లాడుతారు. ఇప్పటికే బీసీలకు దమ్ము, ధైర్యం లేదంటున్నారు. బీసీలు ఒక్కటై కాసానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. మన ఓట్లు మనమే వేసుకుందామని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేద్దాం. **- నరేశ్ కుమార్, ఆరె కటిక సంఘం నాయకుడు**

మన ఓట్లు మనమే వేసుకుందాం

మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం. 93 బీసీ కులాలను ఐక్యం చేద్దాం. రాజ్యాధికారం వైపు పయనిద్దాం. బీసీలకు పార్లమెంటు ఎన్నికల్లో సీట్లు ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నారు. బీసీల గురించి మాట్లాడేవారికి గుణపాఠం చెప్పాలంటే చేవెళ్ల నుంచి బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం. **- వెంకటేశ్, రజక సంఘం నాయకుడు**

బీసీ నాయకుడినే గెలిపించి తీరుతాం

బీసీలు పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలందరూ ఐకమత్యంతో రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్నచూపు చూస్తున్నది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి కాంగ్రెస్ లాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలి.

- రాణి, కృష్ణ కాలనీ

బీసీల సత్తా చూపుతాం

చేవెళ్ల గడ్డపై రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీలందరం ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. బీసీలను చిన్నచూపు చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చీరాగానే ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు. **- అశోక్, హఫీజ్‌పేట్**

గులాబీ జెండా ఎగరేస్తాం

కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న
మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు

బడంగ్‌పేట, ఏప్రిల్27: చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తామని మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి అన్నారు. శనివారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పవని, మరోసారి ప్రజలు మోసపోవద్దని వారు వివరించారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాట మార్చిందన్నారు. అలాంటి పార్టీలకు ఓట్లు వేస్తే మోసపోతామని అన్నారు. బీజేపీ దేవుడి పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. అలాంటి పార్టీలకు బుద్ధిచెప్పాలన్నారు. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ ఎంపీపీ సిద్ధాల లావణ్య బీరప్ప, బీఆర్ఎస్ నాయకులు కామేశ్ రెడ్డి, విజయ లక్ష్మి, లలిత, సునీత, బాల్‌రాజ్, పల్లె జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాసాని కిమద్దతుగా ప్రచారం..

కందుకూరు. ఏప్రిల్ 27 : ప్రతి పక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా మండల పరిధిలోని మురళీనగర్, దన్నారం, పులిమామిడి, చిప్ప లపల్లి తదితర గ్రామాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎవరెన్ని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఏజీ అంజయ్యగౌడ్, కాకి దశరథ ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి,గయ్యని సామయ్య, రామాంజనేయులు, బర్కం వెంకటేశ్, సుదర్శన్‌రెడ్డి,క్రిష్ణారెడ్డి, రామకృష్ణ, లక్ష్మాణాచారి, తదితరులు పాల్గొన్నారు.

కాసాని జానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్

ఆర్కేపురం, ఏప్రిల్ 27 : చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ పేర్కొన్నారు. శనివారం సరూర్‌నగర్ డివిజన్ బాబానగర్, చౌడీలో చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలకు మోసపోవద్దన్నారు.

బీజేపీలో చేరికలు

సైదాబాద్, ఏప్రిల్ 27 : సైదాబాద్ డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన మహిళలు శనివారం భాగ్యనగర్ జిల్లా బీజేపీ మహిళామోర్చా అధ్యక్షురాలు మంజులారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వెంకట్రాదినగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది మహిళలు బీజేపీలో చేరటానికి ముందుకు వస్తున్నారన్నారు. నాయకులు శ్రీధర్ రెడ్డి, గడ్డం రమేశ్ పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

ఆర్కేపురం, ఏప్రిల్ 27 : పది సంవత్సరాల నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనలో దేశం అన్ని రంగాల్లో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్-1,2లో రంజిత్‌రెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకుందన్నారు. రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గణేశ్, గడ్డం అర్జున్‌రెడ్డి, పెద్దపూర సైదులు,లింగాస్వామిగౌడ్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షోను విజయవంతం చేయాలి

వనస్థలిపురం, ఏప్రిల్ 27 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షోను జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ కోరారు. వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

కందుకూరు. ఏప్రిల్ 27 : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని సరస్వతిగూడ, లేమూరు. తిమ్మాపూరు, రాచలూరు, గూడూరు, పులిమామిడి, నేదునూరు తదితర గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు గాను ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు.

రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న నర్సింహారెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్27: చైతన్యపురి డివిజన్‌లోని కాలనీల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సోదరుడు నర్సింహారెడ్డితో పాటుగా చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు సోంటి చంద్రశేఖర్‌రెడ్డితో పాటుగా పలువురు నాయకులు చైతన్యపురి డివిజన్‌లోని ద్వారకాపురం, గణేశ్‌పురి, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ప్రజలను వంచిస్తూ సాధ్యం కాని హామీలతో ముందుకు వస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌లను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి లోకల్ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, కనకదుర్గా దేవాలయం డైరెక్టర్ కృష్ణ, కార్మిక విభాగం అధ్యక్షుడు జలెందర్, ఎస్సీ సెల్ నాయకుడు పులి కిరణ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు నవీన్, మహిళా నాయకులు పావని, సంగీత, అర్చన, కవిత, జ్యోతి, మంగ, శారద, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

మీర్‌పేటలో బీఆర్ఎస్ జెండాను ఎగురేసిన బీఆర్ఎస్ నేతలు

బడంగ్‌పేట, ఏప్రిల్27: బడంగ్‌పేట,మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, మహేశ్వరం, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో జెండాలను ఎగుర వేశారు. మీర్‌పేటలో కామేశ్ రెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప, సూర్న గంటి అర్జున్, నాయకులు పాల్గొన్నారు.

బైరమాల్‌గూడలో..

చంపాపేట, ఏప్రిల్27: బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయకుంటే తెలంగాణ రాష్ట్రమే ఉండేది కాదని బీఆర్ఎస్ సీనియర్ నేత గజ్జల మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చంపాపేట డివిజన్ బైరమాల్‌గూడలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గజ్జల మధుసూదన్‌రెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేశారు. అనంతరం డివిజన్ పరిధిలోని పోచమ్మగడ్డలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సోదరుడు రాగిడి నరసింహారెడ్డి బస్తీ వాసులు, పార్టీ యూత్‌వింగ్ ఎల్బీనగర్ అధ్యక్షుడు రవిముదిరాజ్ , మహిళా అధ్యక్షురాలు శాగ రోజా రెడ్డి, నాయకులు ఉమామహేశ్వర్, రమాదేవి, వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాస్మోపాలిటన్ కాలనీలో..

మన్సూరాబాద్: తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికే ఆదర్శప్రాయుడని మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి కాస్మోపాలిటన్ కాలనీలో మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జక్కిడి మల్లారెడ్డి మాట్లాడుతూ కుట్ర పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని తెలిపారు.

బైరమాల్‌గూడలో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ నేత మధుసూదన్‌రెడ్డి

సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడి

ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్

వనస్థలిపురం,ఏప్రిల్ 27: ఆల్ ఇండియా హ్యాం డ్లూమ్ ఎగ్జిబిషన్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటుదని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మీ డియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ మరో వారం రోజుల పాటు ఉంటుందని తెలిపారు. తమ వద్ద అన్ని రకాల చీరలతో పాటు మంగళగి రి,ఉప్పాడ,వెంకటగిరి శారీస్,భాగల్‌పూర్ శారీస్,డిజైనర్ శారీస్ ,కాంతా వర్క్ శారీస్, హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లెనిన్ శారీస్ ,బెంగల్ కాటన్ శారీస్,లేడీ ఫ్యాన్సీ టాప్స్, డిజైన్ బ్లౌజ్ లక్నో బెనారస్ శారీస్ ఖాదీ మెటీరియల్ వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ జైపూర్ బెడ్‌షీట్స్ బొమ్మలు ఇలా మరెన్నో రకరకాల వస్తువులను ఈ ఎగ్జిబిషన్‌లో ఉన్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 వరకు ఉంటుందని పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 27 : ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గల టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించిన బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆచరణలో అమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, నాయకులు సుధాకర్ శర్మ, శంకర్‌రెడ్డి, సాధ మల్లారెడ్డి, ఎంపీటీసీలు బాల్‌రాజ్, ఎల్లారెడ్డి, మల్లేశ్, పార్టీ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఊటు మహేందర్, నర్సింహారెడ్డి,రాజేందర్‌రెడ్డి, భిక్షపతి, బాబురావు, సుధాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి,అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

సునీతారెడ్డిని గెలిపించాలి



దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. శనివారం హనుమాన్‌నగర్‌లో యూత్ నాయకుడు బద్దరి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్క